RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 మంగళవారం 10 సెప్టెంబర్ 2024


Digital Edition




## చేనేత కార్మికులను రుణ విముక్తులను చేస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్**




కేసీఆర్కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని(ఐఐహెచ్) వర్చువల్గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్లో పాంహౌస్ లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్లోకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు.ఐఐహెచ్లో ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు అకాడమీలో ఐఐహెచ్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. "గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు.

## చివరి బాధితుడి వరకు సహాయం అందిస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో ముంపు ప్రాంతాల వరదబాధితులకు నష్టపరిహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరదల్లో నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్టు తాజాగా ప్రకటించింది. అలాగే, తడిచిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని రైతులకు రేవంత్ సర్కార్ హామీ ఇచ్చింది... భారీ వర్షాలు, వరదలపై సోమవారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'చివరి బాధితుడి వరకు సహాయం అందిస్తాం. భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగింది. కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ప్రతీ కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం అందజేస్తాం. మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ.5 లక్షల సహాయం చేస్తాం.వరద ముప్పునకు గురైన ప్రతీ ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సహాయం ఇస్తాం. వరదల కారణంగా తడిచిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం. యుద్ధ ప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు చేపడతాం. డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందకండి. ప్రతీ పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

## రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరంగాసాగుతున్నాయి. వర్షాలతో పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా కాటారం మండలం గంగారంలో ఆయన మీడియతో మాట్లాడారు. ప్రతిపక్షాలు రుణమాఫీ పై చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు. సాంకేతిక సమస్యలు, బ్యాంకుల ద్వారా ఇబ్బందులు, ఇతర సమస్యల వల్ల ఇంకా రుణమాఫీ అందని వారికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలోనే అందజేస్తామని హామీనిచ్చారు.అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగితే తాము వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే, పార్టీ నేతలు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టమన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ పంట నష్టం పై సర్వే చేసి నివేదిక ఇచ్చిన అనంతరం తగిన పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీకి రోజురోజుకు ప్రజల ఆదరణ తగ్గుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమన్నారు. బడుగు, బలహీన వర్గాల నేత మహేష్ గౌడ్ కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.

## హైడ్రా పై విశ్వాసం పోతుంది

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన.పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్థించిన. కానీ, పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షం కు ఇవ్వాలి


**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. బీఆర్ఎస్ బీఫామ్ తో గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీకి ఏపీసీ ఛైర్మన్ పదవి ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షంలో ఉన్న ఇవ్వాలి. కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి కాదుమాజీ మంత్రి హరీష్ రావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇవ్వాలి. కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి కాదు. అరికెపూడి గాంధీకి ఎలా ఇస్తారు. లోక్సభలో పీఏసీ ఛైర్మన్ కేసీ వేణుగోపాలు ఇవ్వలేదా?. రాహుల్ గాంధీ లోక్సభలో భారత రాజ్యాంగాన్ని పట్టుకుని మాట్లాడుతారు. కానీ, తెలంగాణలో మాత్రం రాజ్యంగం ఉండదా?. రాహుల్కు రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు.ఇదే సమయంలో తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ మాట్లాడుతూ.. 'ఈరోజు 16వ ఆర్థిక సంఘాన్ని కలిశాము. ప్రస్తుతం ఉన్న 40 శాతం షేరన్ను 50% పెంచాలని కోరాము. కానీ, ప్రస్తుతం ఉన్న 40% కూడా కాకుండా 31 శాతమే తెలంగాణకి షేర్ వస్తుంది. తెలంగాణకి రావలసిన నిధుల షేర్పై మా వాదన గట్టిగా వినిపించాం. తెలంగాణ ఆదాయం మంచిగా ఉంది మీకు తక్కువ నిధులు కేటాయిస్తామంటే కరెక్ట్ కాదు అన్నారు.

## ముఖ్యమంత్రి కి కేంద్ర మంత్రి బహిరంగ లేఖ

**మన సాక్షి గొంతుక డెస్క్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషనను. రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయి తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు.

## తీరం దాటిన వాయుగుండం..

**మన సాక్షి గొంతుక డెస్క్**

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం పూరీకి వాయవ్య దిశగా పయనిస్తోందని, దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది.. అయితే.. తీవ్ర వాయుగుండం పూరీ సమీపంలో తీరం దాటినట్లు అధికారులు తెలిపారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి..వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం పూరీకి వాయవ్య దిశగా పయనిస్తోందని, దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది.

# ఎడ్ల దివ్యశ్రీ కి ముదిరాజ్ సంఘం నేతలు చేయుత

## శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

గత నెలలో ఎడ్ల నరసింహ ముదిరాజ్ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని శంషాబాద్ టౌన్ మున్సిపల్ ముదిరాజ్ సంఘం సభ్యులు తో కలిసి మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వర్గస్తుడైన కీర్తిశేషులు ఎడ్ల నరసింహ ముదిరాజ్ గారి ఏకైక కూతురు ఉన్నత చదువుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దానికి సహాయంగా పోస్ట్ ఆఫీస్ లో దివ్యశ్రీ పేరుపై ఖాతాను ఓపెన్ చేసి ఒక లక్ష 1,11,000 వేల నగదును జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ..... ముదిరాజ్ సంఘం సభ్యుడైన ఎడ్ల నరసింహ ముదిరాజ్ కుటుంబానికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్య ఆర్థికంగా చేతన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కమిటీ మెంబర్స్ ముదిరాజ్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.. దివ్యశ్రీ ముదిరాజ్ కి ఆర్థిక సహాయం అందించడంలో ఎస్ .జె .ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ కృషి నీ అభినందించారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్క కుటుంబ బంధువుకి కృతజ్ఞతలు తెలిపారు



# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే

## -ముఖ్యమంత్రి సహాయ నిధికి నెల వేతనం విరాళం ప్రకటించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్, సెప్టెంబర్ 09 (మన సాక్షి గొంతుక):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తన వంతు సాయంగా ఒక నెల వేతనం రూ. 2,75,000 సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందుకే తన వంతుగా నెల జీతం విరాళం ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు "కాళోజీ"

## -కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా -నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులర్పించిన -కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి




**వరంగల్, సెప్టెంబర్ 09 (మన సాక్షి గొంతుక):**

తెలంగాణ సాధనలో, ప్రగతిలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ కలెక్టర్ ప్రవీణ్య నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు కాళోజీ నారాయణ రావు అని అన్నారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని తెలిపారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజీ రచనలతోనే యువతను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించాయని, తన రచనల ద్వారా పెత్తందారీ వ్యవస్థ అన్యాయాలను ఎదిరించాడని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజీ రచనలు యువతలో స్ఫూర్తిని రగిలించాయని, సామాజిక సమస్యలపై పోరాడిన మహనీయుడు కాళోజి అని స్మరించుకున్నారు.

# సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా

## బడంగ్ పేట్ మున్సిపాలిటి 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ ఆధ్వర్యంలో గణపతి పూజ శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అమడాపురం కృష్ణ గౌడ్,





**మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**

సిద్ది గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని బడంగ్ పేట్ మున్సిపాలిటి 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ ఆధ్వర్యంలో .వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో యూత్ సభ్యులు మొదటి రోజు పూజ ఘనంగా జరిపారు.ఈ పూజ ఆధ్వర్యంలో జరిగినటువంటి గణేష్ ఉత్సవ కమిటీ పూజా కార్యక్రమానికి హాజరైనటువంటి శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైనటువంటి,అమడాపురం కృష్ణ గౌడ్,వారికి శ్రీ కృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు, శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా రెండవసారి, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు పెద్దలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అలాగే మన కాలనీకి అభివృద్ధి కొరకై ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడారు. ఎ రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ .దితరులు పాల్గొన్నారు.

# వినాయక మండప నిర్వాహకులకు "బహుమతులు"

**వరంగల్, సెప్టెంబర్ 09 (మన సాక్షి గొంతుక):**



గ్రేటర్ వరంగల్ నగరంలో కందుల సత్యనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు మరియు పిల్లలకు కావలసిన సామగ్రిని అందించడం జరిగింది. వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందించారు. అంతే కాకుండా 11వ డివిజన్ లోని ఎందరినో నిర్భాగ్యులను స్థానికుల సమాచారం మేరకు కందుల సత్యనారాయణ ఫౌండేషన్ నిత్యావసర వస్తువులు మరియు సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగింది. నేడు ముఖ్యంగా వినాయక నవరాత్రుల సందర్భంగా కందుల సత్యనారాయణ ఫౌండేషన్ తరుపున వినాయక మండపాలు నిర్వహించే నిర్వాహకులను ప్రోత్సాహ%శీ%చే విధంగా మరియు ఆధ్యాత్మికచింతనను పెంపొందించుటకు గాను ఫౌండేషన్ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఏమనగా 11వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఫౌండేషన్ సభ్యులు సందర్శించి వారి కార్యక్రమ వివరాలు పరిశీలించిన పిదప ఫౌండేషన్ సభ్యుల తుది నిర్ణయం మేరకు మొదటి బహుమతి 5000/- రూపాయలు, రెండవ బహుమతి 3000/- రూపాయలు, మూడవ బహుమతి 2000/-రూపాయలుగా ప్రకటించి చివరి రోజున బహుమతులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా నిర్వాహకులకు అందించడం జరుగుతుంది. కేవలం ఆధ్యాత్మిక చింతన పెంచడం కోసం మాత్రమే ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుల సత్యనారాయణ ఫౌండేషన్ సభ్యులు నాగపూరి పద్మ, పులగం సదానందం, మెడకట్ల సుకుమార్, సూదగోని ఉమ, ఇల్లందుల సుభద్ర, కార్తీక్ సింగ్ ఠాకూర్, గడ్డం రమేష్, చంద్రగిరి నాగార్జున, ముప్పు సతీష్, మొహ్మద్ అల్తాఫ్, మొహమ్మద్ హసన్, నాగారపు క్రాంతి, గాయాల అభి తదితరులు పాల్గొన్నారు.

# పాటలతో నిజాం పాలనను ఎదిరించి

## భూస్వాముల దాష్టికను ఎండగట్టిన "సుద్దాల"

## -శివనగర్ తమ్మెర భవన్ లో అమర కళాకారుల సంస్మరణ సభ ముఖ్యఅతిథిగా -ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్



**వరంగల్, సెప్టెంబర్ 09 (మన సాక్షి గొంతుక):**

తెలంగాణ ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అమర కళాకారుల సంస్మరణ సభ శివనగర్ తమ్మెర భవన్ లో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ అధ్యక్షతన జరిగిన అమర కళాకారుల సంస్కరణ సభకు ముఖ్యఅతిధులుగా తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. సుద్దాల హనుమంతు ఒక చేత పెన్ను ఒక చేత నన్ను పట్టి తన ఆట పాటలతో కవిత్వంతో నిజాం పాలకులను ఎదిరించి ప్రజా పోరాటానికి ఒక ఊపును తీసుకొచ్చిన వాడు సుద్దాల హనుమంతు నిజాం పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో భూస్వాముల దాస్తికను ఎండ కట్టడంలో ఒక్క దిక్సూచిగా పనిచేశాడు. పాటను ఆ విధంగా మలిచి పాలకుల గుండెల్లో గురిపెట్టిన సుద్దాల హనుమంతు పాటలు నిజాం వ్యతిరేక పోరాటం చేస్తున్న విప్లవకారుల పెదాల పైన అలకగా నర్తించేది ఆయన కవిత్వంలో ఆవేశం ఎంతుంది ఆలోచన ఉంటుంది సామాజిక స్పృహ ఉంటుంది సామాజిక స్పృహలో ఆవేశంగా అర్థవంతంగా చేసే ఆలోచనె సుద్దాల కవిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీర గాథలను పాడుతూ.. భార్యాభర్తలు ఇద్దరు గుండాల భూస్వామ్య జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన చిన్నబోయిన అప్పన్న కమలమ్మ వారి వీర గాథలను కొనియాడారు. ప్రజా వాగ్దయకారుడు ఎండి నిస్సార్ పండు వెన్నెలలో వెన్నెలలోన పాడేటి పాటలేమాయే అనేక పల్లె పాటలతో ప్రజలను చైతన్యవంతం చేశాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర గాథలను పాడుతూ.. ఎల్లమకంటి శ్రీనివాస్ తన భార్య సుజాత ఉద్యమంలో పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ, ఎండి మున్ని, కోయిల సాంబలక్ష్మి, కలమంచి చిన్న యాదగిరి, అమ్ముడాల సుమలత, బోళ్ల వసంత, కుంట శాంతి, ఏనుగుతల లలిత, నీరటి రజిత, ముత్యాల శ్రీలత, దాడి శ్రీ కన్య, కామెర విమల, బొమ్మకంటి స్వప్న, సీనియర్ కళాకారుడు నామోజు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో హాజరైన మాజీ జెడ్పీటీసీ విశాల



**మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**



ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా మరియు సభ్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ సమావేశంలో స్థానిక సంస్థల సభ్యుల సలహాలు సూచనలు కోరారు..

# సభకు తరలి వెళ్ళిన పద్మశాలి సంఘం నాయకులు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,తెలంగాణ గవర్నమెంట్ సెక్రటరీ, మరియు చేనేత కమీషనర్ శ్రీమతి శైలజ రామాయ్యర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన చేనేత భారీ బహిరంగ సభ కు బచ్చన్నపేట మండల చేనేత పద్మశాలి సంఘం నాయకులు బస్సులలో తరలి వెళ్లారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలభిషేక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూత్రిఫ్ట్ నేతన్న కు చేయూత రిలీజ్ చేయడం తో పాటు నూతన పథకం లు ఏర్పాట్ల ప్రకటన మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రారంభం చేయడం జరుగుతున్న కార్యక్రమానికి తరలి వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర సొసైటీ అధ్యక్షులు విమల కృష్ణమూర్తి, పద్మశాలి సంఘం నాయకులు గుర్రపు బాలరాజు, గణపురం నాగేష్, గుండా కేశవులు, వల్లాల శ్రీనివాస్, వేముల మురళి, కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత పాము రమేష్, గడ్డం సుధాకర్, గడ్డం భాస్కర్, శ్రీరామ్ శ్రీహరి, గణపురం వెంకటేశం, లక్ష్మణ్, మచ్చ సతీష్, మామిడాల పాండు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు.సోమవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా (49) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న అర్జీల గురించి ఆరా తీశారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి,అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ప్రతి సోమవారం అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణిని తప్పనిసరిగా నిర్వహించాలని, రెవెన్యూ కు చెందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,సంబంధిత దరఖాస్తుల రికార్డులను సరిచూసుకోవాలని,అర్జీదారులకు సరిగ్గా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామానికి చెందిన చెరుకూరి శ్రీనివాస్ రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి పట్టా మార్పిడి కొరకు దరఖాస్తు చేసుకున్నారు.నర్మేట్ట మండలం, బొమ్మకూర్ గ్రామానికి చెందిన మాలోత్ మచ్చేందర్ రెవెన్యూ శాఖకు సంబంధించి తన సర్వే నంబర్ 106 వారాసత్వ భూమికై జరిగే అక్రమాలను అరికట్టి నిజమైన హక్కుదారులకు భూమిని కేటాయించి,తగు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు.దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మేడ రామచంద్రయ్య పంట రుణం రెన్యువల్ కొరకు ఎల్డీఎంకు ఆర్జీ ద్వారా కోరారు.జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన రాధిక రెవెన్యూ శాఖకు సంబంధించి జాతీయ రహదారి భూ సేకరణ పరిహారం గురించి విన్నవిస్తూ అర్జీ చేశారు.జనగామ మండలం యశ్వంతపూర్ గ్రామానికి చెందిన మేక సరోజన ఎల్ఆర్ఎస్ - 2020 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లో యశ్వంత పూర్ గ్రామ పంచాయతీలో నమోదు కాకుండా జనగామ మున్సిపాలిటీ పరిధిలో తప్పుగా నమోదు జరగడంతో దానిని సవరించుట కోసం వినతిపత్రం సమర్పించనైనది.ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ,ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత,డీఆర్డీఓ వసంత,సీపీఓ ఎల్. శ్రీనివాస్,డీఈఓ రాము,డీపీవో స్వరూప,జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి,డీడబ్ల్యూఓ జయంతి,డీఏఓ రామారావు నాయక్,వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి.

**తెలంగాణ రాష్ట్ర బాషా దినోత్సవం.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట ప్రతినిధి.**

జనగామ జిల్లా బచ్చన్నపేట ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని వారి విగ్రహానికి బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బచ్చన్నపేట మండల పిఎ సిఎస్, చెర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ షబ్బీర్ హైమద్, మండల నాయకులు ఎండీ కైసర్,బొమ్మెన సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, తప్పెట్ల వినోద్ కుమార్ లు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ, కాళోజి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని, తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజి అని కొనియాడారు తెలంగాణలో ఎంతోమంది కవులకు స్ఫూర్తి నింపిన ఆదర్శ వంతుడు కాళోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జి.జె.సి లో ఘనంగా తెలంగాణా భాష దినోత్సవం

**కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మక%శీ%చ నందు తెలంగాణా వైతలీకుడు, ప్రజల పక్షం వహించిన ప్రజాకవి, రచయిత,ఉద్యమకారుడు, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి కళాశాల అధ్యాపకులు కాళోజి స్ఫూర్తి ని కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు.నేటి విద్యార్థులు చైతన్య శీలులుగా జీవిత గమనం పొందాలని సుంచిశారు.తెలంగాణా ఆవిర్భావ%శీ% తరువాత అతని పేరు మీద కాళోజి హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అన్నారు.ప్రాంతేతరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానుభావుడు కాళోజీ అని కొనియాడారు.కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు వెంకటేష్ ని సన్మానం చేశారు.వ్యాస రచన మరియు వ్యక్తిత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# రూ.6.50 లక్షలతో వైకుంఠ రథం అందజేసిన కుమారులు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో శ్రీరం శెట్టి రాజమ్మ ఫౌండేషన్ (అమ్మ ) జ్ఞాపకార్థం వారి కుమారులు ఉచిత వైకుంఠ రథాన్ని సోమవారం రోజున గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని ఆరు లక్షల 50 వేల



రూపాయలతో వైకుంఠ రథాన్ని గ్రామ ప్రజలకు అందజేశానన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాణ కోసం ఈ వైకుఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన గ్రామానికి తన వంతుగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. శ్రీరం శెట్టి రాజమ్మ ఫౌండేషన్ (భర్త) రాములు, కుమారులు యాదగిరి సార్ ,రాజు, నాగరాజు ,కూతురులు మేఘమాల కరుణ అల్లుళ్లు వెంకటయ్య సార్ రాజయ్య , గట్టు మల్లేశం, చింతపండు అంజయ్య, గుర్రాల రవీందర్ రెడ్డి ,రామిని మదన్మోహన్, కోక్కలకొండబాబు, ఈర్ల శివరాములు, ఆకిరెడ్డి శ్రీధర్, బోడ కుంటి మల్లయ్య , మామిడి ఐలయ్య, బాలచందర్, కృష్ణ, మామిడి మల్లయ్య, నీల పాపయ్య ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ అధ్యక్షులు గా గంగం సతీష్ రెడ్డి

**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేట మండలం లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గంగం సతీష్ రెడ్డి నియామకమయ్యారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సతీష్ రెడ్డి మాట్లాడుతూ మండల లయన్స్ క్లబ్ ఏర్పడిన కొన్ని సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు గాను పెన్నులు బ్యాగులు పరీక్ష కిట్టులు అందించడం,షుగర్ వ్యాధులకు టెస్టులు ఉచితంగా అందించడం, వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం, రక్తదాన శిబిరాలు, మెడికల్ వైద్య శిబిరాలు, నిరుపేదలకు ఆర్థిక సాయం అందించడం ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందన్నారు. లయన్స్ క్లబ్ ఆర్థిక లక్ష్యంగా సేవా కార్యక్రమాలు లక్ష్యంగా తమ వంతు కృషి అందజేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు కన్నా పరుశరాములు, బెజాడి సిద్ధులు, నరేడ్ల బాల్ రెడ్డి ఆంజనేయులు, పులిగిల్ల పూర్ణచందర్, రవీందర్ రెడ్డి, మునిని రాజు గౌడ్, జిల్లా రాజయ్య, మేకల రంగారెడ్డి, నరోత్తం రెడ్డి, సిద్ధి మల్లయ్య, మల్లేశం , మదన్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు...

# మహిళా సాధికారిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



మహిళా సాధికారిత ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని జాఫర్గడ్ మండలం కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ నందు మహిళా సాధికారిత మరియు మహిళలు బాలికలు రక్షణ కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి బాల్య వివాహాల గురించి సోషల్ మీడియా,సోషల్ మీడియా వల్ల జరిగే అనర్థాల పై అవగాహన కల్పించడం జరిగింది.టోల్ ఫ్రీ నంబర్స్,పౌష్టికాహారం,విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాజమాన్యం విద్యార్థులు మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర,హేమలత,ఏం.టి. ఎస్ ప్రియాంక పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక
మంగళవారం 10 సెప్టెంబర్ 2024

**తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఋణమాఫీ చేయడంతో,చేనేతలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులలో కొంత తొలగిపోతాయని,చేనేత కార్మికులకు 30 కోట్ల రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు,పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళి కి చేనేత సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్రు ఇస్తారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

# బస్సు ప్రమాదంలో చనిపోయిన బాధితులకు న్యాయం చేయాలి

## కలెక్టర్ ను కలిసిన బాధిత కుటుంబ సభ్యులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గత వారం రోజుల క్రితం పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద బస్సు లారీ ఢీకొన్న సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పాలకుర్తి చెందిన మహమ్మద్ నసీమా తో పాటు మరో ముగ్గురు మహబూబాబాద్ చెందినవారు చనిపోగా వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడి వారిని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఇదే విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రమాదంలో చనిపోయిన పాలకుర్తి నివాసి మహమ్మద్ నసీమా కుటుంబ సభ్యులు తో కలిసి జనగామ సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కలిసి బస్సులో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని వినతి పత్రం అందించారు.దానికి కలెక్టర్ రిజ్వాన్ భాషా సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబానికి ఆదుకుంటామని వారు తెలిపారు.అనంతరం సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఇట్టి బస్సు సంఘటన జరిగి వారం రోజులైనా ఇప్పటివరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించకపోవడం,కనీసం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి కూడా తెలపకపోవడం చాలా బాధాకరమని అలాగే పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని రెడ్డి బస్సు సంఘటనలో చనిపోయిన పాలకుర్తి వాసి మహమ్మద్ నసీమా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.సిఎం రేవంత్ రెడ్డి ఇట్టి సంఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని,వారికి ప్రభుత్వం నుండి 25 లక్షల ఎక్స్గ్రేషియా,ఇందిరమ్మ ఇల్లు,చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కరీం,బషీర్,అబ్దుల్లా,అన్వర్,అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సన్ ఎనిమల్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోతులకు అరటిపండ్లు వేయడం జరిగింది

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 09. (చెన్నూర్)**



జైపూర్ మండలం వెలిసాల మల్లన్న గుడి దగ్గర కోతులుకు, మరియు ముగజీవులకు అడవిలో ఆహారం లేక రోడ్లపైకి వచ్చి యాక్సిడెంట్ తో చనిపోతున్నాయి. వాటి బాధను చూసి చలించిపోయి సన్ అనిమల్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోతులకు అరటి పండ్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్లు గోపాల్, ఒరుగంటి శ్రావణ్ లు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు మరియు మూగజీవులకు సమాజానికి తమ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ కన్వీనర్లు గోమాస ప్రభాకర్, కె. శిరీష, కోకన్వీనర్లు కాసం ప్రదీప్, ముడుకుంట్ల మధుకర్, చేట్టిపల్లి సాయికుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.

**బిఆర్ఎస్ నాయకులు ఏంటే శ్రీనివాస్ కురుమ.**
**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లో బిఆర్ఎస్ నాయకులు ఏంటే శ్రీనివాస్ కురుమ, మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన, ఎమ్మెల్యేలు, వారి సొంత లాభాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు హైకోర్టు తీర్పు, ప్రజలు స్వాగతించే తీర్పును ఇచ్చిందని త్వరలోనే తెలంగాణలో వీరి సభ్యత్వాలు రద్దయి ఉప ఎన్నికలు ఏర్పడతాయని, ఇలా ఒక పార్టీలో గెలిచి వేరే పార్టీలో పోయే వారికి తగిన గుణపాఠం తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్నారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నిలబెట్టుకోవాలి
పైళ్ల ఆశయ్య సిపిఐఎం రాష్ట్ర కమిటీ డిమాండ్
మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 09. (చెన్నూర్)



చెన్నూరు సిపిఎం మండలం శాఖ మహాసభ సమావేశం నాగజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పతాక పథకావిష్కరణ చేసి మహాసభ మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. గత మూడు సంవత్సరాల్లో మనం చేసిన కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలు, చర్చించుకోవడం, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగింది. అని వారు అన్నారు. ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి, ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, మహాలక్ష్మి పథకం, ఆధార్ కార్డు సంబంధం లేకుండా గృహజ్యోతి అమలు చేయాలని, విష జ్వరాలనుంచి ప్రజలను, కాపాడాలని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, వ్యవసాయ కూలీలకు కూలిరేటు పెంచాలని, విద్య వైద్యం పేద ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని మురికివాడలో రోడ్లు కాలువలు నిర్మాణం చేయాలని మహాసభ తీర్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి సిపియం జిల్లా కార్యదర్శులకు సభ్యురాలు, బోడెంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే రవి మండల కార్యదర్శి కోటపల్లి ,సభ్యులు, నాగజ్యోతి, సమ్మక్క, కరీమా, బోన్ల సరిత, యామిని, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో కాళోజీ జయంతి తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర లో ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలు,తెలంగాణ భాషా దినోత్సవాన్ని పోతన గ్రంథాలయంలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు భుజేందర్,దేవసాని ఉపేందర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి,అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా చాటిన గొప్ప ప్రజా కవి కాళోజి అని, తెలంగాణ భాష యాస కొరకు శ్రమించిన అక్షర శిఖరం కాలోజీ నారాయణరావు,నేటి మేధావులంతా కాళోజీలు అయితే ప్రజలకు కడగండ్ల కష్టాలు కొంతైనా తప్పేవేమో అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో భార్గవ్ గౌడ్, జగదీష్,రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంబర్తి వాసి జయంత్ బాబు కు నిట్ వరంగల్ నుండి డాక్టరేట్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికి చెందిన చీటూరి లక్ష్మి – కీ.శే. అబ్బయ్య గారి కుమారుడు సిహెచ్ జయంత్ బాబు కు ప్రతిష్టాత్మక నిట్ వరంగల్,కంప్యూటర్ సైన్స్ విభాగం లో చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ ను అందజేసింది.ప్రొఫెసర్. ఆర్.పద్మావతి మార్గదర్శకత్వం లో పరిశోధన చేసి సమర్పించిన "రింగ్-ఎల్ డబ్లుఈ బేస్డ్ పోస్ట్- క్వాంటమ్ ఆతేంటికేషన్ ప్రోటోకాల్స్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అండ్ బ్లాక్ చైన్ అప్లికేషన్స్" అనే పరిశోధక గ్రంథానికి గాను ఈ డాక్టరేట్ అందుకున్నారు.ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి మాట్లాడుతూ,క్వాంటమ్ కంప్యూటింగ్ అభివృద్ధి చెందుతున్న ఈ కాలం లో ప్రస్తుతం ఉపయోగం లో ఉన్న సెక్యూరిటీ సిస్టమ్స్ గణిత ప్రమణాల కోడింగ్ మరియు డీకోడింగ్ భవిష్యత్తులో సులభం అవుతుంది. కావున క్వాంటమ్ కంప్యూటర్ కూడా డీకోడింగ్ చేయలేని కొత్త తరహా సెక్యూరిటీ సిస్టమ్స్ రూపొందించే పరిశోధన కంప్యూటర్ సైన్స్ విభాగం మరియు ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ లో విప్లవాత్మక మార్పు కు దోహద పడుతుందని తెలియజేశారు.ఈ విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు,మరియు విద్యా రంగానికి సంబంధించిన ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగం లో నిట్ వరంగల్ నుండి జనగామ ప్రాంతానికి ఇదే మొదటి డాక్టరేట్ కావడం విశేషం.



# నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే %శ్రీ
మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి తదితరులు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రజాపద్దుల చైర్మన్ గా నియామకమైనందున శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మల్లు రవి.



# ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంపికయ్యారు.అదేవిధంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియామకం అయ్యారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు. ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు. ఎమ్మెల్యే శంకర్ చైర్మన్ గా ఉన్న ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.

# తెలంగాణలో 50 లక్షల నూతన సభ్యత్వ నమోదులు చేయాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు
జనగామ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం -2024 కార్యశాల ప్రారంభం
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



బిజేపి జిల్లా అధ్యక్షులు డా.ఆరుట్ల దశమంత రెడ్డి అధ్యక్షతన,జిల్లా కన్వీనర్ కొంతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,ఓబీసీ మోర్చా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కడకంచి రమేష్ లు హాజరయ్యారు.ముఖ్యఅతిథి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచలోనే అతి పెద్ద జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని,అన్ని పార్టీలలో నాయకులు లీడర్ లు ఉంటారు కేవలం మన బీజేపీ లో మాత్రమే కార్యకర్తనే నాయకుడు లీడర్ అని అన్నారు.2019 లో దాదాపు 11 లక్షల మంది మన తెలంగాణ లో సభ్యత్వ నమోదు చేశారు.ఈ సారి మనం అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకొని మన తెలంగాణ లో మన కేడర్ పెరిగింది.మన బలం పెరిగింది అని జాతీయ పార్టీ నుండి మనం 50 లక్షల వరకు నూతన సభ్యత్వ నమోదు చేయాలని ఆదేశించారు.కావున ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లో 200 నూతన సభ్యత్వ నమోదులు చేపట్టాలి అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రాజు,సరికొండ విద్యాసాగర్ రెడ్డి,ఉడుగుల రమేష్,రామ్మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు శివరాజ్ యాదవ్,సౌద రమేష్,దుబ్బ రాజశేఖర్ గౌడ్,మూడు నియోజకవర్గాల మండల అధ్యక్షులు వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయిని మల్లేష్ శ్రీనివాస్ రాంబాబు గార్ల మాతృమూర్తి పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 9..



జనగామ జిల్లా లింగాలఘణపురం మండల కేంద్రంలోని మన ప్రగతి రిపోర్టర్ బోయిని మల్లేశం .కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ రాంబాబు మాతృమూర్తి లక్ష్మీ గారు అనారోగ్యంతో మరణించగా వారి పార్థికదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన గ్రామ శాఖ అధ్యక్షులు బుట్ రెడ్డి రాజా రవీందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ సాదం విజయ్ మనోహర్ . నీలం మోహన్ . మాజీ ఎంపీటీసీ కేమెడీ బిక్షపతి . ఎడ్ల ఆంజనేయులు .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ . పోరెడ్డి మల్లారెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కడకంచ రవి కుంటి నర్సింగరావు వంగ ఉప్పలయ్య పరిద రాజశేఖర్ మండల నాయకులు తదితరులు ఉన్నారు

# మాజీ ఎంపీటీసీ ఆత్మీయ మిత్రుడు భార్గవ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మొబైల్ అడ్డాలో జర్నలిస్ట్ కెపి ఆధ్వర్యంలో ఘనంగా బర్త్ డే వేడుకలు
మన సాక్షి గొంతుక /, తెలంగాణ బ్యూరో



మధురపురం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం భార్గవ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు షాద్ నగర్ పట్టణంలో మొబైల్ అడ్డాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ కేపీ, సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, మొబైల్ అడ్డా యజమాని నవీన్ కుమార్ తదితర సిబ్బందితో కలిసి బరువ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భార్గవ్ కుమార్ రెడ్డిని పూలమాలలతో సత్కరించి జన్మదిన

శుభాకాంక్షలు తెలిపారు..

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

కాళోజీ విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించిన ఎంపీ డా. కడియం కావ్య.
మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 9



ప్రముఖ ప్రజా కవి, సాహితీవేత్త కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా హన్మకొండలోని ఆయన విగ్రహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడుతూ... పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని మనిషి ధర్మాన్ని ఎలిగెత్తి చాటిన గొప్ప మానవతావాది ప్రజా కవి కాళోజి గారని అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ నిరంకుశ పాలకులను నిలదీసిన ప్రజా కవి కాళోజి చిరస్మరణీయుడని వరంగల్ ఎంపీ స్పష్టం చేశారు. నిక్కచ్చితనం తన రచనలలో భాగమని నైజాం పాలనలో రజాకారులు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడి అరాచకాలు సృష్టించినప్పుడు అవకాశం చిక్కితే ఆ పాలకులను కాటేసి తీరాలంటూ నా గొడవ ద్వారా స్పష్టంగా పిలుపునిచ్చారని అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదగా వరంగల్ లో కాళోజీ కళాక్షేత్రానికి ప్రారంభించుకోబోతున్నాం అన్నారు.